మా తాత కెప్టెన్ జీవితం ఆదర్శం

మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ పూజిత

- మరోసారి మా నాన్నను ఆశీర్వదించాలి
- కేసీఆర్ సెంట్‌మెంట్‌కు.. గెలుపును బహుమానంగా ఇవ్వాలి
- అక్కన్నపేట, జనగామ గ్రామాల ప్రచారంలో ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ పూజిత

అక్కన్నపేట, నవంబర్ 18 : మా తాత కెప్టెన్ లక్ష్మీకాంతారావు జీవితం అందరికీ ఆదర్శమని, ఉద్యమ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటేయాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ కుమార్తె డాక్టర్ పూజిత అన్నారు. శనివారం మండలంలోని అక్కన్నపేట, జనగామ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమ మా నాన్న వొడితెల సతీశ్‌కుమార్ రెండు కండ్లుగా భావిస్తున్న నిస్వార్థపరుడునన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గమే తన బలం, కార్యకర్తలు బలగమని కొనియాడారు. ప్రతి పండుగను ప్రజల మధ్యలో జరుపుకొంటాడని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సార్‌కు సెంట్‌మెంట్ హుస్నాబాద్ నియోజకవర్గం లక్ష్మీ నియోజకవర్గం అభివర్ణించారు. కేసీఆర్ సార్ సెంట్‌మెంట్‌కు అనుగుణంగా బీఆర్ఎస్ గెలుపును బహుమనంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీలు మాలోత్ లక్ష్మీబీలునాయక్, లకావత్ మానస, జడ్పీటీసీ భూక్యా మంగ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, పార్టీ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురాములు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రామ్‌రెడ్డి, నాయకులు శంకర్, వెల్ది శోభారాణి, ఏలేటి నిర్మల, చిట్యాల సంపత్, రమేశ్, శ్యాం, సోషల్ మీడియా కన్వీనర్ మిట్టపల్లి రాజు, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ ఫలాలు

బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే సతీశ్ కుమార్ తనయుడు ఇంద్రనీల్

- హుస్నాబాద్ ఎమ్మెల్యే తనయుడు ఇంద్రనీల్
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

భీమదేవరపల్లి, నవంబరు 18 : సంక్షేమ ఫలాలు గడపగడపకూ చేరాయని హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్ కుమార్ తనయుడు ఇంద్రనీల్ అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూరులో యువకులు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ సమక్షంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ప్రజల దైనందిన జీవితం ఎలా ఉందో మన పెద్దవాళ్లను అడిగి తెలుసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో చెరువులకు మరమ్మతులు, ప్రాజెక్టుల నిర్మాణం, జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అర్హులందరికీ పింఛన్లు, గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన వొడితెల సతీశ్ కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి, సర్పంచులు మాడుగుల కొమురయ్య, వేల్పుల రవి, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేశ్, సట్ల రఘుపతి, బీఆర్ఎస్ నాయకులు మారుపాటి మహేందర్‌రెడ్డి, నవాబ్ పాషా, మాక లాజరస్, జక్కుల రమేశ్, మర్రి మల్లేశ్, కండె రమేశ్, చింత రాజు పాల్గొన్నారు.

సతీశ్‌కుమార్‌ను మళ్లీ గెలిపిద్దాం

కోహెడ, నవంబర్ 18 : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను మూడో సారి వేసి గెలిపిద్దామని కోహెడ ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ముదిరాజులు వెల్దండిపల్లి గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. హుస్నాబాద్‌లో సతీశ్ కుమార్‌తోనే అభివృద్ధి పనులు జరిగాయని, మరోసారి గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదన్నారు. కార్యక్రమాలలో కోహెడ సర్పంచ్ పేర్యాల నవ్య, ముదిరాజ్ సంఘ నాయకులు, వెల్దండిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

వెల్దండిపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న దేవేందర్‌రావు

సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

కూచనపల్లిలో కార్యకర్తలతో బీఆర్ఎస్ యువనేత ఇంద్రనీల్‌బాబు

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 18: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తనయుడు, బీఆర్ఎస్ నేత వొడితెల ఇంద్రనీల్ అన్నారు. శనివారం మండలంలోని కూచనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకే ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

అక్కన్నపేట, నవంబర్ 18: మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నది. ఇప్పటికే ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మండలంలోని 31 గ్రామాలు, గిరిజన తండాలు, అనుబంధ పల్లెల్లో ప్రచారం పూర్తిచేశారు. కాగా, ఆయా గ్రామాల్లోని పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శనివారం మండలంలోని కట్కూరు, చౌటపల్లి, గుబ్బడి, రామవరం, గండిపల్లి, కుందన్‌వానిపల్లి గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీలు, గిరిజన సంఘాలు, విద్యార్థి, యూత్ విభాగాలు, మండల కమిటీలు ప్రజాప్రతినిధుల కలిసి ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ గెలుపు ఖారుదైనట్లుగా పేర్కొంటున్నారు.

చాపగానితండాలో పత్తిచేన్లులోకి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న గిరిజన నాయకులు

19వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బొజ్జ హరీశ్

సతీశ్‌కుమార్‌ను గెలిపించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 18 : మంచి మనసున్న నాయకుడు వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ పట్టణాన్ని అన్నింటా అభివృద్ధి చేసిన నాయకుడు సతీశ్‌కుమార్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమానంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలందిస్తున్న సతీశ్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, బోజు రమాదేవి, పెరుక భాగ్యారెడ్డి, గూళ్ల రాజు, బొల్లి కల్పన, జనగామ రత్నమాల, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, మాజీ కౌన్సిలర్ పచ్చిమట్ల ప్రతిభ, బీఆర్ఎస్ నాయకులు పూదరి రవీందర్‌గౌడ్, బండి పుష్ప, మిల్కూరి రవీందర్, నమిలికొండ రాజు, దొంతరబోయిన శ్రీనివాస్, కూతాటి విజయభాస్కర్, మేకల వికాస్‌యాదవ్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ఎమ్మెల్యే తనయుడు ఇంద్రనీల్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 18 : మండలంలోని జిల్లెలగడ్డ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద శనివారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ తనయుడు ఇంద్రనీల్ వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసులకు ఇంద్రనీల్ పూర్తిగా సహకరించారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న జడ్జి శివరంజని

హుస్నాబాద్, నవంబర్ 18 : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శివరంజని అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని మాంటిస్సోరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జరిగిన క్రీడా, సాంస్కృతిక దినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు నేర ప్రవృత్తి లక్షణాలకు దూరంగా ఉండాలనానరు. సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులు, చిన్నారులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని, వీటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవీందర్, షాజుథామస్, హెచ్ఎం అబ్దుల్ మన్నన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.